క్లుప్తంగా

వైద్యశిబిరం

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. పిల్లలు, వృద్ధులు, మహిళలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పాక శ్రీనివాస్ వైద్యులు అరుణ్‌కుమార్, మైదం రాజు, అఖిల్, సదానందం, జాబిల్లి, శృతి, లక్ష్మీనారాయణ, స్రవంతి, పంచాయతీ కార్యదర్శి కొడెపాక నరేశ్, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజును అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు సోమవారం శాలువాతో సన్మానించారు. తొలుత నాగరాజుకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తప్పెట రమేశ్, మందాటి కుమారస్వామి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, నాయకులు మాడిశెట్టి మొగిలి, ముత్యాల శ్రీనివాస్, పల్లాటి రమేశ్, గోపతి కొమురయ్య, తాళ్లపెల్లి స్వామి, పసునూటి పరశురాములు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత



నల్లబెల్లి : మండలంలోని ధర్మారావుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గ్రామానికి చెందిన గుండెబోయిన అజయ్ సోమవారం ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా అజయ్‌ను హెచ్‌ఎం రామస్వామి అభినందించారు. కార్యక్రమంలో ఏఏపీసీ అధ్యక్షురాలు జెట్టి పావని, ఉపాధ్యక్షురాలు బోయినపల్లి మల్హల్‌రావు, పంచాయతీ కార్యదర్శి వేణుమాధవ్, సీఆర్‌పీ లక్ష్మీనర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ కల్పన, ఆశ వర్కర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

నివాళి



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన తక్కళ్లపల్లి ఆగారావు (87) సోమవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాపయ్యపేటలో..

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటకు చెందిన మిట్టగడుపుల నర్సయ్య సోమవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, నాయకులు కన్నం సందీప్, మేడి వెంకటేశ్వర్లు, తాళ్ల సమ్మయ్య, కన్నం వెంకన్న, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నంబర్ వన్ కాలనీలో..

చెన్నారావుపేటలోని నంబర్ వన్ కాలనీకి చెందిన బొమ్మకంటి కొమ్మాలు అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి గ్రామ పెద్ద బర్ల దేవదాస్, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షుడు జంగిలి రాజేశ్, నాయకులు నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, ఆకులపల్లి ఉప్పలయ్య, నర్మెట యాదగిరి, ఆకులపల్లి అజయ్, బొమ్మకంటి రాజు, మాదాసి ప్రవీణ్, బారపాక నవీన్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

సరుకుల అందజేత

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో కతీజా, శివరామపురంలో మారెపల్లి గోపాల్ రెడ్డి, మైలారంలో తాళ్ల సుగుణమ్మ ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. తొలుత బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం కాట్రపల్లికి చెందిన గుమ్మడిరాజు నాగలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయను పరామర్శించి నగదు సాయం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలో సేవలు సున్నా..!

● సమయపాలనలో వైద్యుడి నిర్లక్ష్యం

నర్సంపేట రూరల్ : మండలంలోని ఇటుకాలపల్లిలో పల్లె దవాఖానా ఉన్నా వైద్య సేవలు అందడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యుడు సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా సిబ్బంది సైతం ఆయన్ను అనుసరిస్తున్నట్టు కనపడుతోంది. కొన్ని సందర్భాల్లో ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఆశ కార్యకర్తలే మందులు అందించి పంపిస్తున్న పరిస్థితి ఉంది.

మండలంలోని నర్సింగాపురం, ఏనుగల్‌తండా, ఇటుకాలపల్లి, కొండ సముద్రం తండా, ఆకులతండా గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంగా ప్రభుత్వం రూ.16 లక్షలు వెచ్చించి ఇటుకాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె దవాఖానా నిర్మింపజేసింది. ఒక వైద్యుడు, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఐదుగురు ఆశ కార్యకర్తలను నియమించింది. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు వైద్యసేవలు అందించాల్సి ఉంది. కాగా కొద్ది నెలల క్రితం ప్రభుత్వం ఒక ఏఎన్‌ఎంను ఇతర ఆస్పత్రికి డిప్యూటేషన్‌తో పంపించింది. కొద్ది రోజులుగా వైద్యుడు ఉదయం 11.30 గంటలకు వస్తూ సాయంత్రం 4 గంటలకు ముందే వెళ్తున్న దుస్థితి నెలకొంది. ఆశ కార్యకర్తలు ఒకరు లేక ఇద్దరు ఆస్పత్రిలో ఉంటుండగా మిగతా ఆశ కార్యకర్తలు ఫీల్డ్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో వైద్యుడు, ఏఎన్‌ఎం ఆలస్యంగా వస్తుండడంతో రోగులకు ఆశ కార్యకర్తలే మందులు అందిస్తున్నట్టు పలువురు తెలిపారు.



ఇటుకాలపల్లి పల్లె దవాఖానా

సమస్యలు పరిష్కరిస్తాం



పల్లె దవాఖానాలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తా. వైద్యుడు, సిబ్బంది సమయపాలనను పరిశీలిస్తా. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటా. రోడ్డు, యోగా గది కుంగిన విషయం, ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

\- అరుణ్ చంద్ర, వైద్యాధికారి, పీహెచ్‌సీ

యోగా గది కుంగిన వైనం

దవాఖానా నిర్మాణం నాసిరకంగా చేపట్టడంతో యోగా గది కుంగిపోయింది. ఈ క్రమంలో కుంగిన గదిలో రోగులతో యోగా చేయించే అవకాశమే లేకుండా పోయింది. అలాగే ఆస్పత్రికి వచ్చే దారి మట్టి రోడ్డు కావడంతో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బురదమయమై నీరు నిలిచి రోగులు ఇబ్బంది పడుతున్నారు. శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆస్పత్రికి రోడ్డు నిర్మింపజేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



బురదమయంగా మారిన రోడ్డు

యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం

● ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్

వర్ధన్నపేట/నర్సంపేట రూరల్/సంగెం : వ్యవసాయ సీజన్ మొదలై రెండు నెలలు గడుస్తున్నా రైతుల అవసరం మేరకు యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోట్టి సదానందం, సంగెం మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి రైతులకు అవసరమైన మేరకు బేషరతుగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలని డిమాండ్ చేస్తూ సమాఖ్య ఆధ్వర్యంలో సంబంధిత తహసీల్దార్లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్, సదానందం, ఇస్మాయిల్ మాట్లాడారు. రైతులు అప్పు చేసి విత్తనాలు నాటి వర్షాలకు మొలకెత్తినా యూరియా లేకపోవడంతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అనేక హామీలు గుప్పించి రైతులను నమ్మించి అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులతో మోసపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పంట రుణాలు పూర్తి స్థాయిలో మాఫీ కాకపోగా బ్యాంకర్లు ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు పంట రుణాలు సైతం ఇవ్వడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు, పురుగు మందులు, యూరియా అందించడంతోపాటు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మేరకు అర్హులందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి మంద రవి, ఎంసీపీఐ (యూ) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాషుక్, ఏఐకేఎఫ్ నాయకులు ఓదెల రాజన్న, కత్తి సుధాకర్, సోమిడి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో..

గీసుకొండ : ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో తహసీల్దార్ రియాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి కనకం సంధ్య మాట్లాడారు. సకాలంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గూడ సురేశ్, సుధాకర్, రాజమౌళి, గోపాల్, మల్లేశ్, లలిత, రాజమణి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

గీసుకొండ : స్థానిక ఎస్సైగా రాజు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై ప్రశాంత్ బాబు మహబూబాబాద్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. అలాగే ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సైగా రోహిత్ విధుల్లో చేరినట్టు సీఐ తెలిపారు.

రైలు కిందపడి 30 గొర్రెలు మృతి

నెక్కొండ : మండలంలోని పెద్దకొర్పోలు సమీపంలో రైల్వే ట్రాక్ దాటుతున్న క్రమంలో ఓ రైలు ఢీకొని సుమారు 30 గొర్రెలు మత్యువాత పడ్డాయి. స్థానికుల కథనం ప్రకారం.. వివరాలిలా.. గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన గొర్రెలను మేత కోసం స్థానిక రైల్వే ట్రాక్ పక్కకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఊర కుక్కలు గొర్రెల మందపై దాడికి యత్నించాయి. దీంతో బెదిరిపోయిన సుమారు 30 గొర్రెలు రైలు పట్టాల మీదకు పరుగు తీయడంతో అదే సమయంలో వెళ్తున్న రైలు ఢీకొట్టింది. బాధిత రైతుకు సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలుస్తోంది.

మొహర్రం

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో సోమవారం మొహర్రం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. పీరీల పండుగలో హిందువులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

నర్సంపేట : పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థి ఎం.అన్వేశ్ బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యాభ్యాసానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అన్వేశ్‌ను స్కూల్ డైరెక్టర్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, అకడమిక్ ఇన్‌చార్జ్ నాజియా ఇక్బాల్ అభినందించారు. అనంతరం డైరెక్టర్ జావెద్ మాట్లాడుతూ అన్వేశ్ పదో తరగతిలో 571 మార్కులు సాధించాడని, ఎన్‌సీసీలో జిల్లా ఉత్తమ క్యాడెట్ అవార్డు అందుకున్నాడని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాడనితెలిపారు.

రైతులకు భరోసా కల్పించాలి



వర్ధన్నపేట : నియోజకవర్గ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న గువ్వలజోడు ఎస్సీ, ఎస్టీ రైతులకు సరైన పరిహారం అందించి భరోసా కల్పించాలని అంబేడ్కరిజం జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ విజయ్‌సాగర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

పరామర్శ

పర్వతగిరి : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కుసుమ రాధమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుమారుడైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుసుమ యాకాంబ్రంను వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సోమవారం పరామర్శించారు. తొలుత రాధమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, నాయకులు కుడికాల శ్రీధర్, బత్తిని జలేందర్, గుండా సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటితో ఆరోగ్యం

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : స్వచ్ఛమైన నీటిని తాగితేనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాపురంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నీటి శుద్ధీకరణ పథకంలో భాగంగా బాల వికాస సంస్థ సుమారు 30 ఏళ్లకుపైగా పలు గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కేవలం రూ.5కే క్యాన్ వాటర్ అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అప్పల్‌రావుపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఊడ్గుల వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే పరామర్శించారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివ కుమార్, రెడ్లవాడ పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంపత్, నాయకులు కేవీ.సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

● ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి దుర్గాప్రసాద్

వర్ధన్నపేట : విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని రాజీవ్ బాలస్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్‌బీఎస్‌కే) హనుమకొండ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దుర్గా ప్రసాద్ సూచించారు. మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయంలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఆహారం తీసుకునే ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, తదితర సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి కవిత, హెచ్‌ఎం శ్రీలత, హెల్త్ సూపర్ వైజర్ దివ్య, ఫార్మసిస్ట్ ధినేశ్, ఏఎన్‌ఎం శారద తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దుర్గాప్రసాద్

శాంతిభద్రతల రక్షణలో వీపీఓలు కీలకం



నల్లబెల్లి : రికార్డులను పరిశీలిస్తున్న డీసీపీ అంకిత్ కుమార్

● ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్

దుగ్గొండి/నల్లబెల్లి : పల్లెల్లో శాంతిభద్రతల రక్షణలో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు (వీపీఓ) కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ తెలిపారు. దుగ్గొండి, నల్లబెల్లి పోలీస్‌స్టేషన్లను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ కౌంటర్లు, లాకప్ గదులు, స్టోర్ రూములను సందర్శించారు. రికార్డుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, బాధితులకు న్యాయం చేస్తామన్న భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, ఇతర నేరాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

‘ఆయిల్ పామ్’తో అధిక లాభాలు

● ఏపీఓ ఫాతిమా మేరీ

నర్సంపేట రూరల్ : ఆయిల్ పామ్, పండ్ల తోటల సాగుతో అధిక లాభాలు సాధించొచ్చని ఏపీఓ ఫాతిమా మేరీ తెలిపారు. మండలంలోని ఏనుగల్ తండాకు చెందిన రైతులు ఏర్పాటు చేసిన మూడెకరాల ఆయిల్ పామ్ తోటలో ఆమె ఉపాధి హామీ పథకం కింద సోమవారం మొక్కలు నాటారు. అనంతరం కొబ్బరి, నిమ్మ తోటల్లోనూ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసుకుని లాభాలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఇతర అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.



ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న ఏపీఓ, రైతులు

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ చందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

● బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

నర్సంపేట : బీఆర్‌టీయూ నాయకుడు గుండెబోయిన కొమురయ్యను కార్మిక పక్షపాతిగా రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు అభివర్ణించారు. కొమురయ్య ఇటీవల మృతి చెందిన క్రమంలో స్థానిక వాసవి కల్యాణ మండపంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సంస్మరణ సభకు రాంబాబు అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల రక్షణ కోసం కొమురయ్య సాగించిన పోరాటాలను స్మరించారు. కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. తొలుత కొమురయ్య చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. సభలో ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సీఐటీయూ జిల్లా నాయకుడు హన్మకొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న రాంబాబు

ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నర్సంపేట : మాట్లాడుతున్న నాయకులు



నల్లబెల్లి: అధికారులను సన్మానిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా పరిధిలోని నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపురం, రాయపర్తి, గీసుకొండ, సంగెం మండలాల్లో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, తదితర సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలతోపాటు పద్మశ్రీ మంద కృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణాల్లోని, గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఎంఆర్‌పీఎస్ జెండాలు ఆవిష్కరించారు. నల్లబెల్లిలో తహసీల్దార్ కృష్ణ, ఎస్సై గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య కార్తీక్, ఎంఆర్‌పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపల్లి ప్రణయ్‌దీప్, రాష్ట్ర నాయకుడు నమిండ్ల చిన్నస్వామి, డీబీడీపీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని కుంటపల్లికి చెందిన జున్న రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి రమేశ్ పదో తరగతి నాటి మిత్రులు సోమవారం రూ.30,500 సాయం అందజేశారు. తొలుత రమేశ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రమేశ్ స్నేహితులు రావుల భాస్కర్, జున్న రవి, రొట్టె యాకయ్య, రమణాచారి, రవి, ప్రవీణ్, గంగాధర్, కృష్ణకుమార్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాతతండాలో..



గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండా పరిధిలోని పాత తండాకు చెందిన భూక్య సింహాద్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి సోమవారం రూ.10 వేల సాయం అందించారు. బాలకిశోర్‌రెడ్డి పంపించిన నగదును సింహాద్రికి స్థానిక నాయకులు బాలాజీ, మాధవరావు, ధరంసోతు వీరన్న, బాదావత్ రాజు, చంద్రభాను తదితరులు అందజేశారు. తొలుత కాంగ్రెస్ నాయకులు సింహాద్రిని పరామర్శించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



నర్సంపేట : మాట్లాడుతున్న రాజేందర్



సంగెం : మాట్లాడుతున్న బ్రహ్మాచారి

నర్సంపేట రూరల్ : ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ కోరారు. నర్సంపేట మండలంలోని భాంజీపేట గోదాములో మారపాక సుమన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో రాజేందర్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ఉద్యోగుల, కార్మికుల హక్కులను కాలరాస్తోందని చెప్పారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా సవరించి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించిందని విమర్శించారు. సమావేశంలో యూనియన్ కోశాధికారి గొర్రె ప్రదీప్, నాయకులు మారపాక సుమన్, బాలు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బోళ్ల కొమురయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మగాని సదానందం, విఘ్నేశ్, రాజు, సాయి, రాంబాబు, గాదం రమేశ్, సుమన్, కాట్ల రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు టి.బ్రహ్మాచారి మాట్లాడారు. సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు అరూరి కుమార్, పోలబోయిన శ్రీనివాస్, గుండేటి స్వామి, రాజేందర్, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో ప్రతిరోజు మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆ గ్రామ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు మచ్చిక రాజు కోరారు. ఈ మేరకు ఆయన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ సత్యశారదకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మహేశ్వరంను ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయగా నెలకోసారి మాత్రమే పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని చెప్పారు. వర్షకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. రోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని కలెక్టర్‌కు సూచించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రాజు